www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 14 జూన్ 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

మలేరియా నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తొండవరం హైస్కూల్ కాలనీ లో డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మలేరియా నిర్మూలన కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ డి.అప్పారావు, సూపరింటెండెంట్ ఎన్వి.రామారావు, ఎంపిహెచ్ఎ(ఎం) జెవిఎస్ఆర్.ప్రసాద్, ఎఎన్ఎం జ్యోతి, ఆశా వర్కర్ రాజేశ్వరి, ఎంఎల్‌హెచ్ పీడీ.సుభాషిని, నందంపూడి ఉపసర్పంచ్ ఎన్.మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తొండవరంలో డే ఫ్రైడే కార్యక్రమంలో వైద్య సిబ్బంది

ఖరీఫ్ సన్నద్ధతపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

ఖరీఫ్ సన్నద్ధతపై కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ లో ప్రకృతి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ సేంద్రీయ ఉత్పత్తుల ద్వారా మానవుల జీవన ప్రమాణాల మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. నరేగా అనుసంధానంతో కాలువ గట్లు అభివద్ధి చేసి కూర గాయలు సాగును ప్రోత్సహించడం పాడి పరిశ్రమ అభివద్ధికి పశువుల యూనిట్లు పశుగ్రాసం అభివద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పశుసం వర్ధక శాఖ అధికారులు మీరు జాతి పాడిప శువులను అందించేం దుకు వివిధ కార్పొరేషన్లు బ్యాంకుల ద్వారా రాయితీతో కూడి న రుణాలు ఇప్పించి పాడి పరిశ్రమగా అభివద్ధికి పాటుపడాలన్నారు. పశుగ్రాసం అభివృద్ధికి నరేగా అనుసంధా నంతో చర్యలు తీసుకోవాలన్నారు. కోకో పంట సాగు ను నరేగా అనుసంధానం తో మూడు సంవత్సరాల పాటు ఎకరాకు మెటీరియల్ , వేతన కాంపోనెంట్ల కింద రూ.1,59,000 గ్రాంట్‌గా అందిస్తుం దని తెలిపారు. కొబ్బరి తోట ల్లో అంతర్ పంటలుగా కోకో సాగును కనీసం వెయ్యి ఎకరాలలో నరేగా అనుసంధానంతో ప్రోత్సహించాలని ఉద్యాన శాఖను ఆదేశించారు. కోకో సాగుకు అనువైన మండలాలలో రైతు సేవా కేంద్రాల ద్వారా లక్ష్యాలు నిర్దేశించి అంబాజీపేట ఉద్యాన విశ్వవిద్యాల యం సాగుకు చర్యలు చేపట్టాల న్నారు. అదేవిధంగా పశు గ్రాస విత్తనాల ను రాయితీపై అందించి పశుగ్రాసం, పశువుల కొట్టాల నిర్మాణం కొరకు నరేగా ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రైతుకు లాభ దాయకంగా ఉండే 1318 వరి వంగ డాన్ని ఖరీఫ్ సీజన్లో ప్రతి మం డలంలో కనీసం 50 శాతం విస్తీర్ణంలో సాగు చేసేలా రైతులను అన్ని విధాల ప్రోత్సహించాలన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సహజ సేంద్రియ వ్యవసాయం ద్వారా దిగుబడులు పెంచాలని సూచించారు. పశుగ్రాసాలను పెంచుతూ పశువులకు మేతగా వేయడంతో పాటు భూసారాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో పాడి పశువుల సంఖ్యను పెంచే దిశగా అధికారులు సమ న్వయంతో పాటుపడాలన్నారు. పశువుల యూనిట్ల కొనుగోలు సంబంధించి స్కేల ఆఫ్ ఫైనాన్స్‌ను పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పశుగ్రాసం విస్తీర్ణానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికలను అధికారు లు సంయుక్తంగా రూపొం దించాలన్నారు. ఎంటియు నిక్రా 1443 నూతన వరి వంగడాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు రెండు కేజీల వరి విత్తనాల ప్యాకెట్లను రైతుల కు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, ఉద్యాన అధికారి బివి.రమణ, డ్వామా పీడీ మధుసూదన్ పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు, ఎల్‌డిఎం కేశవ వర్మ, మూడు శాఖల సిబ్బంది పాల్గొ న్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

పారిశ్రామికవేత్తగా ఎదగాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేలా ..

స్వర్ణాంధ్ర-2047 దార్శ నికతకు అనుగుణంగా ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామి కవేత్తగా ఎదగాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేలా యువత మహిళలను ప్రోత్సహిం చాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కమిటీ సభ్యు లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ నందు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి 15వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పు రోగతి, క్లస్టర్ల అభివద్ధి బిజినెస్ ప్రోత్సాహకాలు ఈజీ ఆఫ్ డూయింగ్, పిఎం విశ్వకర్మ యోజన నూతన ప్రతిపాదనలు భూముల లభ్యత 14వ సమావేశపు తీర్మానాలపై తీసుకున్న చర్యలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పికెపి.ప్రసాద్, ఎపిఐఐసి జోనల్ అధికారి రమణా రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి బివి.రమణ, తదితరు లు పాల్గొన్నారు.

అర్హులందరికీ తల్లికి వందనం జమ చేయాలి

- నిబంధనలు సడలించాలి
- సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అమలాపురం

టిడిపి కూటమి ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగా 'తల్లికి వందనం' నగదును అర్హులైన విద్యార్థులందరికీ నిబంధనలు సడలించి తల్లుల ఖాతాల్లో జమ చేయాలని సిపిఎం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డగోలు నిబంధనలతో దాదాపు 9 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఆదాయ పరిమితిని సడలించి గ్రామాల్లో రూ.2.5 లక్షలు, పట్టణాల్లో రూ.3 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ తల్లికి వందనం వర్తింప జేయాలన్నారు. ఆదాయంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారందరికీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి, ఇంటర్లో అడ్మిషన్లు అయిన వెంటనే వారికి కూడా నగదు చెల్లించాలని కోరుతున్నామని అన్నారు. స్కీం వర్కర్స్, వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. గత ప్రభుత్వం విధించిన షరతులను నాడు విమర్శించిన కూటమి నేతలు నేడు అంతకు మించిన షరతులు పెట్టి లబ్ధిదారులతో పాటు నగదును కూడా తగ్గించడం సరికాదన్నారు. రూ.15వేలు నేరుగా తల్లులకు చెల్లిస్తామని, ఇప్పుడు రూ.2,000 మినహాయించారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా ఇస్తామని చెప్పి, ఫీజు రీయింబర్స్ మెంట్ పొందుతున్న కుటుంబంలోని విద్యార్థులకు ఈ పథకం అమలు కాకుండా మినహాయించడం హామీ ఉల్లంఘనేనని అన్నారు. ఇంత వరకు ఫీజురీయింబర్స్ ఎవరికీ ఇవ్వకుండానే ఆ పేరుతో తల్లికి వందనంపై కోత విధించడం అన్యాయమన్నారు. విద్యాహక్కు చట్టం కింద ప్రయివేటు స్కూళ్లలో చదువుతున్న వారి తల్లులకు కాకుండా నేరుగా స్కూళ్ల మేనేజ్మెంట్ ఖాతాలకు చెల్లించడం ప్రభుత్వ విద్యను దెబ్బతీయడమేనని అన్నారు. గ్రామ వార్డు సచివాలయాలలో వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించి అర్హులందరికీ ఈ పథకం అమలు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన లో వారి లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, ఎన్ .బలరాం, కె.కృష్ణవేణి, టి .నాగవరలక్ష్మి, జిల్లా నాయకులు పీతల రామచంద్రరావు, కె.శంకర్, పి.శివ, పాము బాలయ్య తదితరులు ఉన్నారు.

నగరంలో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు తదితరులు

బస్టాండ్‌లో సౌకర్యాలు మెరుగుపరచాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, పరిశుభ్రమైన మంచినీరు అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల సూచించారు. రామచంద్రపురం బస్టాండ్ ను శుక్రవారం ఆమె పరిశీలించారు. బస్సు స్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు కల్పిస్తున్న సేవలు, సౌకర్యాలు, డిపో మేనేజర్ అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్యాంటీన్లో అమ్మే తినుబండారాలు యొక్క ధరలు సక్రమంగా ఉండేలాగా చూడాలన్నారు. టాయిలెట్స్ శుభ్రంగా ఉండేలాగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. టూ- వీలర్ పార్కింగ్ ధరలు అధికంగా తీసుకుంటున్నారని ప్రయాణికులు తెలిపారు. పారిశుధ్య కార్మికులు ఒకరే ఉండటాన్ని ఆర్‌డిడి గమనించారు. ఎప్పటికప్పుడు బస్టాండ్ శుభ్రంగా ఉండేలాగా చర్యలు చేపట్టాలని, బస్సులు వచ్చేటప్పుడు మైక్‌లో ప్రతి బస్సు ఎక్కడికి వెళ తుంది ప్రయాణికులకు వివరించేలాగా మైక్‌లో తెలపాలని దేశించారు. మంచినీటి సరఫరాకు తీసుకోవలసిన చర్యలను ఆమె డిపో మేనేజర్ వివరించారు.

సౌకర్యాలపై వివరాలు అడుగుతున్న ఆర్‌డిఒ డి.అఖిల

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరం మొల్లేటి వారి మెరకవాసులు తాగునీటి సమస్యపై శుక్రవారం ఖాళీ బిందెలతో రహదారిపై నిరసన తెలిపారు ట్యాంకుల నుంచి తాగునీరు సరఫరా చేస్తున్న నిర్ణీత సమయములో అందడం లేదని, గత 25 రోజుల నుంచి సక్రమముగా తాగునీరు అందక అవస్థ పడుతున్నామని,ఆ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు సర్పంచ్ జాలెం రమణకుమారి, పంచాయతీ కార్యదర్శి పివి ఎస్‌వి.ప్రసాద్‌తో చర్చించారు. సాంకేతిక పరంగా ఉన్న సమస్యల వల్ల మంచినీటి సమస్య ఏర్పడిం దన్నారు. దీన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కోళ్ల సురేష్, మొల్లేటి శ్రీనివాస్, బత్తుల సత్యవతి, ధోనిపాటి శేషా లక్ష్మి, బల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లిలో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద యాత్రికుల సౌకర్యార్థం నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవనం, పార్కింగ్ కేంద్రం, రహదారి నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పరిశీలించారు. ఎటువంటి లోపాలు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదానాన్ని పరిశీలించారు. యాత్రికులకు లభిస్తున్న సౌకర్యాల గురించి, అన్నదానం ఏర్పాట్ల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆలయానికి వచ్చే యాత్రికులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆలయ అధికారులను ఆదేశించారు.

అన్నదాన భవన నిర్మాణానికి దాతల విరాళాలు

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందజేశారు. శుక్రవారం అమలాపురానికి చెందిన వరద శరన్ కుమార్ , సూర్య నాగ వెంకట అమత దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,01,116 కాకినాడ కడపకు చెందిన గొర్రెల సాయి వెంకట వంశీ, వారి కుటుంబ సభ్యులు రూ.50,116, విజయవాడ చెందిన పచ్చిపులుసు రామకృష్ణ, లీలా శ్రీ నిర్మలా కుమారి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.51,116 ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాలను అందజేశారు..

అన్నదాన భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ సత్యానందరావు

బాల కార్మిక రహిత సమాజం కోసం కృషి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

బాల కార్మిక రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నాగేమల్లేశ్వరరావు అన్నారు. బాల కార్మికులను గుర్తించేందుకు శుక్రవారం కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీ బందం పర్యటించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కాశి శివ నాగ మల్లేశ్వర రావు పర్యవేక్షణలో ఈ తనిఖీలు జరిగాయి. ఈ బృందంలో విద్యాశాఖ, పోలీస్ శాఖ (ఎఎస్ ఐ), శ్రమ ఎన్‌జిఒకు చెందిన దుర్గారావు, ఐసిడిఎస్ నుంచి అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ దుకాణాలు, వ్యాపార సంస్థలు, వృత్తి నిర్వహణ కేంద్రాల్లో బాల కార్మికుల విషయమై తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 18 సంవత్సరాల లోపు బాల కార్మికులు ఎవరూ కనిపించలేదు. బృందం సభ్యులు యజమానులకు చట్ట నిబంధనలపై అవగాహన కల్పించారు. బాల కార్మిక చట్టాల ప్రకారం, 18 ఏళ్ల దాటకముందే పిల్లలను పనిలో పెట్టడం నేరమన్నారు. అటువంటి పక్షంలో రూ.50 వేలు జరిమానా, జైలు శిక్ష విధించే అవకాశముందని, బాల కార్మికుని పేరుతో రూ.20 వేల నష్ట పరిహారం డిపాజిట్ చేయాలని తెలిపారు. వేతనాల విషయంలో విభేదాలు నెలకొన్న యజమానులు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, అమలాపురం వద్ద విచారణకు హాజరై, తగిన వేతనాన్ని 10 రెట్లు పెనాల్టీతో చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. బాల కార్మిక నిషేధ చట్టంలోని సెక్షన్ 3, 3ఎ ప్రకారం నేరాలు నమోదు చేసి కోర్టులో కేసులు దాఖలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మాట్లాడుతూ బాల కార్మిక నిర్మూలన కోసం ప్రతి యజమాని చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని నేటి బాలలే రేపటి పౌరులు అన్న విషయాన్ని గుర్తుంచుకొని, వారిని చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. మండపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాలను బాల కార్మిక రహిత ప్రాంతాలుగా మార్చేందుకు అదరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో తనిఖీ బందాలు పాల్గొన్నారు.

అంగరలో షాపులను తనిఖీ చేస్తున్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నాగమల్లేశ్వరరావు

చొప్పెల్ల కాలువకు సాగునీరు విడుదల

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల కాలువకు ఆలమూరు సాగునీరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, స్థానిక నీటి సంఘం అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి శుక్రవారం సాగు నీటిని విడుదల చేశారు. ఈ కాలువ ద్వారా చొప్పెల్ల, నర్సిపూడి, మోదుకూరు, గుమ్మిలేరు, మండపేట గొల్లపుంత ప్రాంతాలలో 3,400 ఎకరాలు సాగులో ఉన్నాయి. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ ఈ కాలువపై సాగినీటి ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు ప్రకారం పంట పొలాలకు నీటిని అవసరమైనంత మేర వాడు కోవడం శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ ఛైర్మన్ వైట్ల గంగరాజు, చొప్పెల్ల నీటి సంఘం ఉపాధ్యక్షుడు పాలచర్ల సత్యనారాయణ, నీటిపారుదల శాఖ ఎఇ కృష్ణ త్రిమూర్తులు, లాకు సూపరింటెండెంట్ శేఖర్, సిబ్బంది శ్రీనివాస్, సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విడుదల చేస్తున్న డిసి అధ్యక్షుడు గోపాలస్వామి తదితరులు

అడ్మిషన్ల పరిశీలన

ప్రజాశక్తి - మండపేట

మండపేట మండలంలోని ద్వారపూడి జడ్‌పి బాలికొన్నత పాఠశాల లో శుక్రవారం విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియను మండల విద్యాశాఖధికారి నాయుడు రామచంద్రరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వారపూడి గ్రామంలో జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల లో వివిధ ప్రయివేటు స్కూల్స్ నుంచి విద్యార్థులను తల్లిదండ్రులు తీసుకుని వచ్చి బాలికొన్నతో పాఠశాలలో జాయిన్ చేస్తున్నారన్నారు. అలాగే ద్వారపూడి గ్రామం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణతలు సాధిస్తున్నారని అన్నారు. ఈ పాఠశాలలో చేర్చేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో విద్య కమిటీ ఛైర్మన్ కాంకటాల మురళీ కృష్ణ పాఠశాల హెచ్ఎం రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, భ్రమరాంబ ,రామలక్ష్మి, పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి రామకృష్ణ జిల్లా పరిషత్ హై స్కూల్లో 24-25 సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. టెన్త్ ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ర్యాలి రామకృష్ణ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2008 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు శుక్రవారం నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

నిధుల మంజూరుపై హర్షం

ప్రజాశక్తి - మండపేట

మండపేట శెట్టిబలిజ సంఘం నాయకులు శుక్రవారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావును కలసి కృతజ్ఞతలు తెలిపారు. మండపేట పట్టణం 13వ వార్డులో శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మున్సిపల్ నిధులు రూ.36 లక్షలు మంజూరు చేయించటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎంఎల్ఎ వేగుళ్లకు పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మాజి మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ ఛైర్మన్‌గా ఉండగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వం దీన్ని రద్దు చేసినట్లు తెలిపారు. పిల్లి సుభాష్ చంద్రబోస్ రూ.30 లక్షలు శాంక్షన్ చేస్తే వైసిపి నాయకులు ఆ నిధులను క్యాన్సిల్ చేశారన్నారు. తమ కోరిక మేరకు ఎంఎల్ఎ వేగుళ్ల చొరవతో మరలా శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పిల్లి గణేశ్వరరావు, మండపేట మార్కెట్ కమిటి ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, పలివెల వెంకన్న, సొసైటి ఛైర్మన్ కుక్కల రామారావు, సంఘ నాయకులు మునిసి సత్యనారాయణ, కుక్కల భాస్కరరావు, ఎం.శ్రీనివాసరావు, వెంకటేష్, కుక్కల సత్యనారాయణ, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో ఎంఎల్ఎ వేగుళ్లను సత్కరిస్తున్న శెట్టిబలిజ నాయకులు

కార్టూ'నిజం'



జగ్గిరెడ్డి హయాంలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి - కొత్తపేట

మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి హయాంలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి విమర్శించారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోనే ఇసుక, మట్టి, మద్యం మాఫియా సామ్రాట్‌గా పేరున్న కొత్తపేట మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి తాను చేసిన అవినీతి, అక్రమాలను ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు ఆపాదిస్తూ మాట్లాడటం వారికే చెల్లిందన్నారు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమవుతుంది అన్న రీతిలో చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. కబుర్లతో కాలక్షేపం చేయడం తప్ప ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరన్నారు. జగ్గిరెడ్డి గారడీ మాటలు కట్టిపెట్టి ఇకనైనా ప్రతిపక్ష పాత్రకైనా న్యాయం చేయాలని గుర్తుచేశారు.

మాట్లాడుతున్న జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బాజ్జి

నాయీబ్రాహ్మణులకు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దేవాల యాల్లో విధులు నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులకు ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా వారి కనీస వేతనాన్ని రూ.20వేల నుంచి రూ.25వేలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులకు ఎంఎల్ఎ తన చేతుల మీదుగా పెరిగిన వేతన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం పాల్గొన్నారు.

పలుకరించిన తొలకరి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎండ వేడిమికి తాళలేక విపరీతంగా పెరిగిన భూతాపాన్ని చల్లబరుస్తూ శుక్రవారం కురిసిన తొలకరి వర్షంతో పుడమి పులకించింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ పది రోజులుగా ఎండలు మండిపోతూ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల వరకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు ఎండలకు తాళలేక విలవిలాడారు. మరోవైపు తొలకరి సేద్యానికి వర్షాల కోసం రైతులు రెండు వారాలుగా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో గురువారం రాత్రి నుండి తొలకరి వర్షాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి వర్షాలు కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంత ఉష్ణోగ్రతలు 28 డిగ్రీలకు దిగివచ్చాయి. నెర్రలు వారిన పంట పొలాలకు, ఇటు సామాన్య ప్రజలకు ముఖ్యంగా వృద్ధులకు చిన్న పిల్లలకు ఈ వర్షాలు ఉపశమనం కలిగించాయి. మూడు రోజులపాటు పిడుగులు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ ప్రకటించింది. చెట్ల కింద ఉండరాదని హెచ్చరికలు జారీ చేశారు. వర్షాలు మరింత బాగా కురిస్తే తొలకరి పంట పనులు వేగం పుంజకుంటాయని రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రారంభమైన తలకరి వర్షాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక మనుషులతో పాటు చెట్లకు వక్షాలకు ఈ వర్షాలు ఎంతో అవసరము. నైరుతి వర్షాలకు వాతావరణం ఒకేసారి చల్లబడి వేసవి ఎండలకు చెక్కు పెట్టిందని చెప్పాలి. మరోవైపు గోదావరి జలాలను కాలువల మళ్లించడంతో రైతులు ఆకుమడులు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

పంట చేలల్లో కురుస్తున్న వర్షం

ప్రాణం నిలిపే దానం.. రక్తదానం..

- ఆసుపత్రుల్లో రక్తం కొరత
- నేడు ప్రపంచ రక్తదాతల దినం

అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పది. సకాలంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మనమిచ్చే రక్తం మరొకరి ప్రాణాలు కాపాడుతుంది. ప్రమాదాల్లో చనిపోతున్న వారు కొందరైతే, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరి రక్తం అందక చనిపోయే వారు ఎక్కువ మంది ఉన్నారు. బాధితుల బాధలు, ఇబ్బందులు కళ్లారా చూసిన యువకులు, దాతలు పెద్దఎత్తున రక్తదానం చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. శనివారం నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్ఫూర్తి కథనం..

ప్రజాశక్తి - రాజోలు

జిల్లాలో ఎవరికైనా రక్తం అవసరమైతే గుర్తుకొచ్చేది రెడ్ క్రాస్, ప్రభుత్వాసుపత్రుల్లోని రక్తనిధి కేంద్రాలు. మొన్నటి వరకు ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టిన ఈరక్తనిధిలో ప్రస్తుతం నిల్వలు అరకొరగానే ఉన్నాయి. అమలాపురం రక్తనిధిలో 300 యూనిట్లు నిల్వచేసే ఫ్రిజ్లో కేవలం 85 యూనిట్లు, రాజోలు రక్తనిదిలో 180 నిల్వచేసే ఫ్రిజ్‌లో 10, రామచంద్రపురం రక్తనిధిలో 150 నిల్వచేసే ఫ్రిజ్‌లో 10 మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందంటే కొరత తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో సుదీర్ఘమైనజాతీయ రహదారి ఉంది. నిత్యం ఎక్కడో ఒక చోట ప్రమాదం జరుగుతూనే ఉంటంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అమలాపురం, కాకినాడ ప్రభుత్వాసుపత్రులకు తరలిస్తుంటారు. కొందరు ప్రయివేటు ఆసుపత్రులకు వెళ తుంటారు. ఇలా నెలకు వేల యూనిట్ల రక్తం అవసరమవుతున్నా వందల యూనిట్లే అందుబాటులో ఉంటోంది. క్షతగాత్రులకు సమయానికి రక్తం అందక ప్రాణాపాయ పరిస్థితులు ఎదురవుతున్నాయి.

1996 నుంచి 98 సార్లు దానం చేశా

ఇంటర్ చదువుతున్న సమయంలో రక్తదానం చేయాలని నిర్ణయించుకున్నా. 1996 నుంచి ఇప్పటికి 98 సార్లు రక్తమిచ్చా.అరుదైన గ్రూపు (ఒ పాజిటివ్) కావడంతో అత్యవసర సమయంలో బాధితులను ఆదుకోవటం సంతృప్తినిస్తోంది. ఈ రకంగా ఇతరుల ప్రాణాలుకాపాడే అవకాశం దక్కిందని భావిస్తున్నా. ప్రతి ఏడాది రక్తం దానంచేస్తున్నా. **-స్టార్ శ్రీను, రాజోలు**

రక్త నిధి కేంద్రాలు ఉన్నా.. నిల్వలు అంతంత మాత్రమే !

జిల్లా వ్యాప్తంగా మూడు మాత్రమే ప్రభుత్వ రక్తనిధి కేంద్రాలు ఉన్నాయి. అమలాపురం ఏరియా ఆసుపత్రి, రాజోలు సిహెచ్‌సి, రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో మాత్రమే ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులు ఉన్నాయి. 4 చోట్ల ప్రయివేటు రక్తనిధి కేంద్రాలున్నాయి వాటిలో యూనిట్కు రూ.1,550 తీసుకుంటున్నారు. ప్రయివేటు రక్తనిధి కేంద్రాల వారు క్యాంపులు నిర్వహించినపుడు కచ్చితంగా 30 శాతం ప్రభుత్వ కేంద్రాలకు ఇవ్వాలన్న నిబంధన ఉన్నా వారు సక్రమంగా ఇవ్వడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రక్తనిధి నిల్వలు పెంచేందుకు విధిగా రక్తదాన శిబిరాలు నిర్వహించాల్సి ఉన్నా ఆ దిశగా ఎవరూ చొరవ చూపడం లేదనే వాదన ఉంది. గతంలో పలువురు సినీ అభిమానులు తమ అభిమాన హీరో పుట్టిన రోజు, ఇతర కార్యక్రమాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి వందల యూనిట్లను నిల్వ కేంద్రాలకు అందజేసేవారు. ప్రస్తుతం ఆపరిస్థితులు కనిపించడం లేదు. ఇటువంటి పరిస్థితి తలెత్తినప్పుడు కలెక్టర్, ఉన్నతాధికారులు ప్రభుత్వ ఉద్యోగులతో స్వచ్ఛంద రక్తదానం చేయించేవారు. ఈ సారి కూడా ఈ విషయమై అధికారులు దృష్టి సారించి స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగుల నుంచి డివిజన్ల వారీగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చు

ఆరోగ్యవంతులు ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేసిన తర్వాత 120 రోజుల్లో ఎర్రరక్తకణాలు తయారవుతాయి.మధుమేహం, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధి ఉన్నవారు, గర్భిణులు మాత్రం రక్తదానం చేయరాదు. పచ్చబొట్టు (టాటూస్) వేసుకున్న వారు రక్తాన్ని ఇవ్వకపోవడమే మంచిది. దానినుంచి హెపటైటిస్- బి వచ్చే అవకాశం ఉంది. రక్తదానం చేస్తు మనిషి చిక్కిపోతాడన్నది అపోహమాత్రమే. కొత్తరక్తం తయారైమరింత ఆరోగ్యంగా ఉంటారు. **-డాక్టర్-, రాపాక రమేష్ బాబు, మలికిపురం**

నేరాలు ఘోరాలు

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - ఆలమూరు

పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు మండలంలోని జొన్నాడ సెంటర్ వద్ద సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నట్లు ఎస్ఐ అశోక్ వివరించారు. ఆ వాహనంలో 42 బస్తాలలో 2 టన్నుల 110 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమయ్యాయన్నారు. దీని విలువ సుమారు రూ.97 వేలు ఉంటుందని, ఎంఎస్ఒ సిహెచ్ఎస్జి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 6ఎ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - కొత్తపేట

తండ్రి మందలించడంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరల్లోకెళ్తే మండల పరిధిలోని పలివెల గ్రామం. శేరేపాలెం గ్రామానికి చెందిన తూల సతీష్ (31) పనికి వెళ్లి వచ్చిన డబ్బులతో రోజు తాగుతూ వస్తున్నాడని తండ్రి సూర్యారావు గురువారం మందలించాడు. దీంతో సతీష్ గదిలోకి వెళ్లి ఎంతసేపటికి రాకపోగా ఒకసారిగా శబ్దం రావడంతో వెళ్లి చూసేసరికి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. దీంతో స్థానికుల సహాయంతో సతీష్‌ను వెంటనే కొత్తపేట ఏరియా ఆసుపత్రి తరలించగా వైద్యులు పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లు తెలిపారు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి.సురేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- నల్లజర్ల

నల్లజర్ల ప్రియాంక కన్వెన్షన్ హాల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం మృతి చెంది ఉన్నట్లు నల్లజర్ల సిఐ రాంబాబు తెలిపారు. ఎవరికైనా ఈ వ్యక్తి వివరాలు తెలిస్తే పోలీస్‌స్టేషన్‌లో లేదా, 9440796614 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పంట పొలాల్లో పనిచేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై కౌలు రైతు మృతి చెందాడు. మండలంలోని పులిదిండి, వెలిచేరు గ్రామాల పంట పొలాల సమీపంలో శుక్రవారం ఈ చోటుచేసుకుంది. స్థానిక వివరాలు ప్రకారం.. మండలంలోని వెలిచేరు గ్రామానికి చెందిన తోట పోసి బాబు (32) ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. పులిదిండి సమీపంలో 5 ఎకరాల వరకు పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటున్నాడు. ఈ తరుణంలో శుక్రవారం సాయంత్రం పొలానికి పురుగుల మందు పిచికారీ చేస్తుండగా మోటర్ దగ్గర ఉన్న జివైర్‌కి 11 కెవి విద్యుత్తు ప్రవహించడంతో విద్యుత్ షాక్‌కి గురై అక్కడికక్కడే మతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి. పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

అనారోగ్య సమస్యలు లేని వారు రక్తదానం చేయాలి

ప్రజాశక్తి - మండపేట

అనారోగ్య సమస్యలు లేనివారు తప్పకుండా రక్త దానం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణం పోసిన వాళ్లమవుతామన్నారు. ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన రక్త దానం కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రక్త దానం చేస్తున్న వారిని ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధకుమారి, ప్రభుత్వ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి -మండపేట

ప్రపంచ రక్తదాన దినోత్సవం పురస్కరించుకుని మండపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సూపరింటెండెంట్ రాధా కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిభిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ రక్త దాన శిబిరాన్ని రాష్ట్ర అంచనాల కమిటి చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కురసాల వీరవెంకట సత్యనారాయణ, కోనే వీర్రాజు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిరుకూరి బాపిరాజు, రోటరీ క్లబ్ అధ్యక్షులు వి.భూషణం, సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

పలు నిర్మాణ పనులకు శంకుస్థాపన

మండపేట పురపాలక సంఘ పరిధిలో పలు నిర్మాణ పనులకు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, పట్టణ టిడిపి అధ్యక్షులు మచ్చా నాగు, మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో టిడిపి నాయకుడు పల్లంరాజు మృతి

ప్రజాశక్తి - అంబాజీపేట


పల్లంరాజు(ఫైల్)

కమ్ముజువారిలంక టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు వాసంశెట్టి పల్లంరాజు(41) విద్యుత్ షాక్‌తో శుక్రవారం మృతి చెందారు. ఆయనకు భార్య, ఒక అమ్మాయి ఉన్నారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల అంబాజీపేట టిడిపి మండల శాఖ సంతాపం తెలుపుతూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పల్లంరాజు మృతి పార్టీకి తీరని లోటని గుర్తుచేశారు. నియోజకవర్గ కో కన్వీనర్ డివివి.సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, మండల తెలుగు ప్రధాన కార్యదర్శి గుబ్బల నాగ వెంకటరమణ, మాజీగ్రామ శాఖ అధ్యక్షులు బొక్కా శ్రీనివాస్, కూటమి నాయకులు తదితరులు మృతుడు పల్లంరాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మొగలికుదురు హైస్కూల్‌కు ఏడు ప్రతిభా అవార్డులు

ప్రజాశక్తి - మామిడికుదురు

మొగలికుదురు హైస్కూల్‌కు ఏడు ప్రతిభా అవార్డులు లభించాయి ఒక్కో విద్యార్థికి రూ.20 వేలు విలువైన చెక్కులను ఎంఇఒలు లక్ష్మీనారాయణ, వెంకన్న బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ మార్గదర్శ కాలను అనుసరించి ఉపాధ్యాయులు విద్యా బోధన కొనసాగిస్తే తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బాలాజీ, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు

జాతీయ స్థాయి పోటీలకు శ్రీనివాస టైక్వాండో క్లబ్

ప్రజాశక్తి - అంబాజీపేట

జాతీయ స్థాయి పోటీలకు శ్రీనివాస టైక్వాండో క్లబ్ ఎంపికైంది. అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో జరిగిన 42వ రాష్ట్రస్థాయి పోటీలలో శ్రీనివాస టైక్వాండో క్లబ్ విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించారని కోచ్ పితాని భార్గవి శ్రీకళ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మాట్లాడుతూ సబ్ జూనియర్ విభాగంలో గిడ్డి జెస్సి లేఖన, జి.లహితీ తేజ, ఎంటిఎస్.లక్ష్మి, ఎం.మౌనిక, పి ఆదిత్య, గోల్డ్ మెడల్స్, ఎంఎల్‌డి నూకేష్, పిఎల్.ప్రసన్న దేవకుమారి, ఎ.భార్గేష్, బిహెచ్. హేమ రిత్విక్, సిల్వర్ మెడల్స్, బి.కుసుమవీరు, జి.పూజిత దేవి బ్రౌంజ్ మెడల్స్ సాధించారన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులు ఈనెల 20న హరిద్వార్ లో జరిగే నేషనల్ పోటీలకు ఎంపికైనారన్నారు. నేషనల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా సెక్రటరీలు బి అర్జునరావు, పితాని త్రిమూర్తులు, ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హెచ్ఎం కె.సాయిరాం ఎస్ఐ కె.చిరంజీవి, పిడి, ఉపాధ్యాయులు అభినందించారు.

విమాన ప్రమాద మృతులకు సంతాపం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాద మృతుల కుటుంబ సభ్యులకు అందరూ అండగా ఉంటామని ముమ్మిడివరం ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిడిపి కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షుడు అర్ధాని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సంతాప సభ జరిగింది. తొలుత రెండు నిమిషాలు మౌనం పాటించి,వారి మతి చెందిన వారికి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గొలకోటి దొరబాబు, దొమ్మేటి రమణ కుమార్, పిల్లి నాగరాజు, గుద్దటి వీరాస్వామి నాయుడు, యళ్ల ఉదయ్, మెండి కమల తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులలో ర్యాలీ

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలుగ చేయాలని, మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ ముమ్మిడివరంలో పలువురు శాంతియుత క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక శ కాశివారితూము సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పలు ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొన్నారు.

జి.అగ్రహారంలో నేడు కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గున్నేపల్లి అగ్రహారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు అనాతవరం నాగసాయి ప్రైమరీ ఐ కేర్ ఆప్టికల్ వారిచే శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తారని శుక్రవారం గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రారావు(రాము) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, దంత పరీక్షలు చేయబడును. అలాగే చత్వారం, తలనొప్పి, దూర దృష్టి లోపం ఉన్నవారికి పరీక్షలు చేసి అతి తక్కువ ధరలోనే నాణ్యమైన కళ్ళజోళ్లు ఇస్తారన్నారు. ఉచితంగా చుక్కల మందులు, శుక్లాలు ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తారు. గ్రామ ప్రజలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ రాము కోరారు.

డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారిగా వేణుగోపాల్

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారి జె.వేణుగోపాల్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్‌ను మర్యా దపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావం జవాబు దారి తనంతో వ్యవహరిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా డివిజన్ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని డిఎల్‌డిఒ వేణుగోపాల్‌కు సూచించారు.

ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేస్తున్న రమణారావు, గుడ్‌సీడ్ ఫౌండేషన్ సభ్యులు

ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందజేత

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం. అనారోగ్యంతో బాధపడుతున్న కాకినాడకు చెందిన గుత్తుర్తి సుగుణ రాణికి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శుక్రవారం అందించారు. గుడ్‌సీడ్ ఫౌండేషన్, మిరాకిల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దీనిని అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సుగుణరాణి సమస్యను పలువురు రమణారావు దష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రమణారావు శుక్రవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ టీమ్ సభ్యుల ద్వారా సుగుణరాణి కి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను ఆమె బంధువులు నవీన్ కు అందజేశారు. కార్యక్రమంలో ముత్తాబత్తుల గణేష్, ముత్తాబత్తుల రవి, జల్లి గోపి,జల్లి సురేంద్ర,ఫౌండేషన్ సభ్యులు పరమట రాజేష్,విప్పర్తి రమేష్, బల్లా చినరాజా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్‌పి ఉన్నత, పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాఠ్యపుస్తకాలు అందజేశారు . ఈ సందర్భంగా ఎంఇఒ కె.తాతారావు మాట్లాడుతూ మండలానికి 12,246 పాఠ్యపుస్తకాలు, 2,290 వర్క్ బుక్స్, 2,656 బ్యాగులు, 17912 నోటు బుక్స్, 228 డిక్షనరీలు,1690 బెల్టు లు, అందాయని వీటిని విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. పాఠశాలలకు స్కూల్ యూనిఫారం, షూస్, రావాల్సి ఉందని అవి అందిన వెంటనే పంపిణీ చేస్తామన్నారు.

ట్రాక్టర్‌లో తరలిస్తున్న మట్టి

జోరుగా మట్టి అక్రమ తవ్వకాలు

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని దొంతుకూరు-పల్లం ప్రధాన రహదారిలో మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ దొంతుకూరు నుంచి పల్లం వెళ్లే ప్రధాన పంట కాలువను సైతం కప్పిపెట్టి మట్టిని తరలిస్తున్నా, నీటిపారుదల, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దొంతు కోరు గ్రామం నుండి అక్రమంగా తవ్విన మట్టిని ట్రాక్టర్ల ద్వారా సమీపంలోని నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గెద్దనాపల్లి గ్రామంలోని అక్రమ లేఅవుట్‌కు తరలిస్తున్నారు. ఈ రవాణాలో మైనర్లు ట్రాక్టర్లను వేగంగా నడుపుతూ పాదచారులను, వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీనిపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, మట్టి అక్రమ తవ్వకాలను అరికట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పర్యావరణానికి, ప్రజల భద్రతకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రజాశక్తి - రావులపాలెం

పొడగట్లపల్లిలో పుస్తకాలు పంపిణీ చేసి ఎస్ఎంసి

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఎస్ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు అన్నారు. శుక్రవారం మండల పరిధి పొడగట్లపలి బెజవాడ గోపాలరెడ్డి జడ్‌పి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి శేషుకుమార్ అధ్యక్షతన పుస్తకాలు, బ్యాగ్ లు పంపిణీ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సహదేవుడు, ఎంపిటిసి సభ్యులు సఖినాల నాగజ్యోతి గణపతి,నీటి సంఘం ఉపాధ్యక్షుడు భూపతిరాజు రామరాజు, అల్లూరి పెద క్రష్ణం రాజు,గోపిశెట్టి సత్తిపండు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఎస్ఎంసి వైస్ చైర్మన్ దుర్గ బాబ్జీ, వార్డు సభ్యులు పులగం ప్రసన్నకుమార్, పట్టా సత్యానందం, గోపిశెట్టి రామ చంద్రుడు, కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యా మిత్ర కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా మిత్ర కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు.

ఉప్పలగుప్తం: ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్ఎంసి చైర్మన్ వాలా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యా మిత్రులను మండల విద్యాశాఖ అధికారులు కె.కిరణ్ బాబు, ఎస్.సత్య కృష్ణ, హెచ్ఎం జి.కనకదుర్గ తదితరులు విద్యార్థులకు విద్యా మిత్ర కిట్లను అందజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సలాది నాగరాజు,గనిశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** కె.గంగవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యామిత్ర కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. విద్యార్థులకు పుస్తకాల బరువును తగ్గించేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల పుస్తకాలను ఒకే పుస్తకంగా ముద్రించి అందజేయడం విశేషం. విద్యా సంవత్సర ప్రారంభంలోనే విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ శ్రీ మన్నారాయణ, వైస్ ఛైర్మన్ వేణు, ఎంఇఒ అలజంగి నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, సైన్స్ అధికారి గిరిజాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థల దోపిడీ అరికట్టాలి

ప్రజాశక్తి,- మండపేట

మండపేట లోని నారాయణ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని, పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థలపైచర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యా సంస్థ వద్ద పుస్తకాలను బయట వేసి ధర్నా చేపట్టిన కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, వెంకట్ మాట్లాడుతూ జిల్లాలో నారాయణ, విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి రూ. లక్షల ఫీజులు వసూలు చేస్తూ తల్లితండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టకపోతే పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు సతీశ్, నూకన్న ప్రసాద్, సుహాస్ తదితరులు, పాల్గొన్నారు.

మహిళను కాపాడిన సిఐ

ప్రజాశక్తి - ఆలమూరు

గోదావరిలో దూకడానికి వెళ్లిన ఓ మహిళను సిఐ విద్యాసాగర్ రక్షించారు. . వివరాలలోకి వెళితే మండలంలోని జొన్నాడ గౌతమి గోదావరి వంతెన వద్ద శుక్రవారం బిక్కవోలు మండలంలోని తోస్సాడికి చెందిన ఓ మహిళ అనుమానాస్పదంగా వంతెనపై సంచారిస్తూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ ఆత్మహత్యకు పాల్పడుతున్న మహిళ ప్రాణాలు రక్షించారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు ఆమెను తరలించి కౌన్సిలింగ్ అందజేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి - ఆలమూరు

వచ్చేనెల 5న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షి దారులు సద్వి నియోగం చేసుకోవాలని ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఐ.ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో పోలీస్ సిబ్బందితో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని తెలిపారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పేపరు ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు

O.S. No. 165 of 2019

Between:
పరకాల శ్రీరామ్ -వాది
AND
కంపా (తెల్లం) పోశమ్మ -ప్రతివాది

To:
ప్రతివాది: కంపా (తెల్లం) పోశమ్మ

కంపా (తెల్లం) పోశమ్మ), W/o. లేటు కంపా రవిప్రసాద్, హిందూ, ఎంప్లాయ్, డో.నెం. 38-2-48/8, పడమట వీధి, ఏలూరు, ఏలూరు JCJC., ఏలూరు జిల్లా.

పై నంబరు దావా ది. 30-06-2025వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివున్నది. పై దావా నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది. 30-06-2025వ తేదీన ఉదయం 10.30 గంటల** నుండి మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

పెద్దాపురం
ది.02-05-2025
M.K.మొహియుద్దీన్
అడ్వకేట్, పెద్దాపురం

పేపరు ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు

I.A. No. 435 of 2019 in O.S. No. 165 of 2019

Between:
పరకాల శ్రీరామ్ -పిటీషనర్
AND
కంపా (తెల్లం) పోశమ్మ -రెస్పాండెంటు

To:
రెస్పాండెంటు: కంపా (తెల్లం) పోశమ్మ

కంపా (తెల్లం) పోశమ్మ), W/o. లేటు కంపా రవిప్రసాద్, హిందూ, ఎంప్లాయ్, డో.నెం. 38-2-48/8, పడమట వీధి, ఏలూరు, ఏలూరు JCJC., ఏలూరు జిల్లా.

పై నంబరు పిటిషన్ ది. 30-06-2025వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివున్నది. పై పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది. 30-06-2025వ తేదీన ఉదయం 10.30 గంటల** నుండి మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

పెద్దాపురం
ది.02-05-2025
M.K.మొహియుద్దీన్
అడ్వకేట్, పెద్దాపురం

పిటీషన్ నోటీసు ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు

E.P. No. 68/2019 in O.S. No. 76/2002

Between:
DHr : పెదిరెడ్డి బుచ్చిరాజు
AND
JDrs : తోట లక్ష్మీకాంతం (died) వగైరా

JDrs No. 11 మరియు 12:
11. Nadipalli Subbalakshmi, W/o. late Venkataramayya, D.No. 35-1-67, Kanchumarthi Street, Rajahmundry.
12. Kondredi Ranga Tayaru, W/o. Venkateswara Rao, near by D.No. 35-1-67, Kanchumarthi Street, Opposite to Lakshmi Electricals, Rajahmundry.

పై నెంబరు అమలు పిటిషన్ పరిహారం నిమిత్తం మీ పయిన డిక్రీ హోల్డర్ అను వారు పై కోర్టు నందు అమలు పిటిషన్ దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 09-07-2025వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

వాది తరపున అడ్వకేట్
చావలి కృష్ణారావు
అడ్వకేట్, పెద్దాపురం

NOTICE

IN the Court of the Honourable Prl. Junior Civil Judge, Pithapuram

O.S. 201/2023

Between:
Gatti Surya Prakash ...*Plaintiff*
Vs
Mohamad Haleem ...*Defendant*

To:
Mr. Mohamad Haleem, S/o. Vazeer, age 40 years, Occ: Business, D.No. 9-1-33A, Kathulagudem, Pithapuram - 533450.

పై నంబరు దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనుట లేదు. కావున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 17-06-2025న వాయిదా వేసియున్నారు. కావున మీరు **ది. 17-6-2025న ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి వద్ద మీ యొక్క సమాధానం దాఖలు చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షంన తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(By Order of the Court)

K.S.R.BHASKAR
SATYAVANI SRI
Advocates, Pithapuram
Dt: 10-06-2025 Cell: 9440860625

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S. 58/2023

Between:
మోపూరి సుబ్బలక్ష్మి -వాది
AND
పెద్దిరెడ్డి మాణిక్య వల్లి అనే అమ్ములు వగైరాలు -ప్రతివాదులు

To:
1. పెద్దిరెడ్డి మాణిక్య వల్లి అనే అమ్ములు, W/o. రామారావు, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
4. గుర్రం ఆదిలక్ష్మి దేవి, W/o. శేషగిరిరావు, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
5. అడపా స్వరూపదేవి, W/o. నాగేంద్రప్రసాద్, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.

దావా షెడ్యూలు ఆస్తి వాది పేర ప్రకటన చేయమని ప్రతివాదుల నుండి స్వాధీనము యిప్పించవలసినదిగాను Consequential Injunction కోరుచూ వాది ప్రతివాదులు 1, 4, 5 యితర ప్రతివాదులపై దావా దాఖలు చేసినారు. 1, 4, 5 ప్రతివాదులకు కోర్టు నుండి దావా సమన్లు అమలు జరుగునందున ప్రత్యామ్నాయ సర్వీసు ప్రతివాదులకు 1, 4, 5 పేపరు ప్రకటన ద్వారా అమలు జరుపవలసినదిగా వుత్తర్వులు యిచ్చియున్నారు. **ది. 09-7-2025 సం॥ తేదీని** 1, 4, 5 ప్రతివాదులు పైన తెల్పిన వారి కోర్టులో **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

ఎన్.వి.సూర్యనారాయణ
అమలాపురం వాది తరపు న్యాయవాది
10-6-2025 అమలాపురం

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A. 700/2023, O.S. 58/2023

Between:
మోపూరి సుబ్బలక్ష్మి -పిటిషనరు/వాది
AND
పెద్దిరెడ్డి మాణిక్య వల్లి అనే అమ్ములు వగైరాలు -రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

To:
1. పెద్దిరెడ్డి మాణిక్య వల్లి అనే అమ్ములు, W/o. రామారావు, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
4. గుర్రం ఆదిలక్ష్మి దేవి, W/o. శేషగిరిరావు, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
5. అడపా స్వరూపదేవి, W/o. నాగేంద్రప్రసాద్, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.

...రెస్పాండెంట్లు/ 1, 4, 5 ప్రతివాదులు

దావా షెడ్యూలు ఆస్తి వాది పేర ప్రకటన స్వాధీనము రెస్పాండెంట్లు/ ప్రతివాదులు 1, 4, 5 మరియు యితర ప్రతివాదులు/ రెస్పాండెంట్లుపై దావా దాఖలు చేయుచూ దావా పర్యవసానము తేలేవరకు దావా షెడ్యూలు ఆస్తికి ఆర్డరు 39, Rule 1&2 సి.పి.సి. ప్రకారం యింజక్షన్ వుత్తర్వులు యిప్పించవలసినదిగా పిటిషనరు/ వాది రెస్పాండెంట్లు/ ప్రతివాదులు 1, 4, 5 మరియు యితర రెస్పాండెంట్లు/ ప్రతివాదులపై IA 700/2023 నెంబరున పిటిషను దాఖలు చేసినారు. 1, 4, 5 రెస్పాండెంట్లుకు కోర్టు ద్వారా నోటీసులు అమలు జరుగనందున ప్రత్యామ్నాయ సర్వీసు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపవలసినదిగా వుత్తర్వులు యిచ్చియున్నారు. **ది. 09-7-2025 సం॥ తేదీని** 1, 4, 5 రెస్పాండెంట్లు/ ప్రతివాదులు పైన తెల్పిన వారి కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

ఎన్.వి.సూర్యనారాయణ
అమలాపురం వాది తరపు న్యాయవాది
10-6-2025 అమలాపురం